**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 17.06.2017.**

## <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" ఉత్తర్వులు</u>

ది.18.06.2017వ తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ.ఒ.ఎన్ డిజిటల్ జోన్, డొంకరోడ్‌లో గల పరీక్షా కేంద్రం నందు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి, స్పేషల్ మేనేజ్‌మెంట్ ఎగ్జకుటివ్ (బ్యాంకింగ్) కు సంబందించిన ఆన్‌లైన్ పరీక్ష జరుగనున్నది.

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద ***<u>ది.18.06.2017 వ తేది "144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్'</u>*** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --